COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది: 1 ఫిబ్రవరి, 2018.

## రాష్ట్రానికి ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్ 2018-19

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర బడ్జెట్ ద్రోహం చేసింది. ప్రజలకు తీవ్ర నిరాశను కలిగించింది. విభజన చట్టంలో పేర్కొన్న రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన వర్సిటీ లాంటివి ప్రకటించలేదు. పోలవరం ప్రాజెక్టు పెండింగ్ బిల్లులకు, అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. గతంలో ఎంతో గొప్పగా ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజి అమలుకు ఎటువంటి కేటాయింపులు లేవు. విభజన వలన జరిగిన ఆర్థిక లోటును పూడ్చేందుకు కేంద్రం చెల్లించాల్సిన 12,500 కోట్లు ఈ బడ్జెట్‌లో లేవు. వ్యవసాయం, ఉపాధి కల్పన తీవ్రమైన సమస్యలుగా ఉన్నాయని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే (2017- 18) పేర్కొన్నది. రైతుల ఆదాయాలు పడిపోయాయని, గడచిన నాలుగు సంవత్సరాల నుండి వ్యవసాయ కార్మికుల నిజ వేతనాలు స్తంభించిపోయాయని ఆర్థిక సర్వే పేర్కొన్నది. ఉద్యోగాల కల్పనకు గానీ, రైతుల రుణభారం తగ్గించడానికి గానీ కేటాయింపులు లేవు. కార్పొరేట్‌లకు పన్ను రాయితీలు ప్రకటించింది. ఎం.పి.లకు వేతనాలు పెంచింది. ఇది పూర్తిగా ప్రజావ్యతిరేకమైన బడ్జెట్. రాష్ట్రానికి మొండిచేయి చూపిన బడ్జెట్. కార్పొరేట్ అనుకూల బడ్జెట్. ఈ బడ్జెట్‌లో ప్రజానుకూలమైన మార్పుల కోసం ప్రజలంతా పోరాడాలని కోరుతున్నాను.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి